
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 1 డిసెంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమం
ఎస్‌ఎఫ్‌ఐ


మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్

ప్రజాశక్తి-నెల్లూరు
విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఉద్యమ స్ఫూర్తిని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ 44వ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా వినోద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయాలని, విద్యాదీవెన, అమ్మఒడి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం 3,4,5 తరగతుల విలీనం చేయడం తగదన్నారు. పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. 33,813 ప్రాథమిక పాఠశాలలను మూసివేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేసిందని, ఈ పాఠశాలలు మూతవేయడం వల్ల నిరుపేద విద్యార్థులు ఎక్కువ మంది విద్యకు దూరం అవుతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,200 పాఠశాలలు విలీనం చేశారన్నారు. ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేసి ప్రాథమిక పాఠశాలలు ముక్కలు చేసే విధానాన్ని విరమించుకోవాలన్నారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి నరమాల సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు ఇప్పటి వరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యాదీవెన వసతిదీవెన, అమ్మ ఒడి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మొటిక్ ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మాజీ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక
మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. హర్ష, పి. శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బాలాజీ, నరేంద్ర, అశ్విన్, సహాయ కార్యదర్శులుగా కిరణ్ సంతోష్ సూర్య ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా అనిల్, పవన్, సుకుమార్, అజయ్, సాగర్, రాజేష్, మధు, విజయ్, కష్ణ, నవీన్ రేవంత్ ఎన్నికయ్యారు.


ఎం హర్ష (అధ్యక్షులు)


పి శ్రీనివాసులు (కార్యదర్శి)

పేద విద్యార్థులకు ఉన్నత విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయం
జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ -'జగనన్న విద్యా దీవెన' నిధులు జమ


సిఎం లైవ్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు
పేద విద్యార్థులు ఉన్నత విద్యను దించాలన్న లక్ష్యంతో ఉన్నత కోర్సులు చదివే విద్యార్థులకు ఫీజుల మొత్తాన్ని జగనన్న విద్యా దీవెన పథకం కింద ప్రభుత్వం త్రైమాసికానికోసారి ఇచ్చే నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తుందని జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా, మదనపల్లి నుంచి జగనన్న విద్యా దీవెన పథకం పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ కింద 2022 జులై-సెప్టెంబర్ త్రైమాసికానికి 11.02 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.694 కోట్లను సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమచేశారు. ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఆనం అరుణమ్మ,కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, జంగం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ వాగలేటి ప్రసన్న, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా, బొందిలి కార్పొరేషన్ ఛైర్మెన్ బి. కిశోర్ సింగ్, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్ ఛార్జీ ఉప సంచాలకులు వెంకటయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కనక దుర్గా భవాని, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ చక్రధర్ బాబుతో కలిసి జగనన్న విద్యా దీవెన పథకం కింద జిల్లాలోని 54,329 మంది విద్యార్థులకు సంబంధించి 35.71 కోట్ల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులైన విద్యార్థులకు అందజేశారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఉన్నత కోర్సులు చదివే పేద విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పథకం కింద ఎంతో దోహదపడుతుందన్నారు. కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. జగనన్న విద్యా దీవెన పథకం కింద జిల్లాలో 54,329 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 35.71 కోట్ల రూపాయలు నగదు జమ చేసినట్లు తెలిపారు. నాడు నేడు కార్యక్రమం కింద రెండో దశ 1390 పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పనులు చేపట్టామని వచ్చే ఫిబ్రవరి నెల నాటికి పూర్తవుతాయని కలెక్టర్ తెలిపారు.


దీక్ష చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయుల దీక్ష భగ్నం
ప్రజాశక్తి-నెల్లూరు
పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలంటూ యుటిఎఫ్ తలపెట్టిన ధర్నా ను భగ్నం చేసేందుకు పోలీసులు అనుసరించిన వైఖరికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు చేపట్టిన నిరసన జాగరణ దీక్షను పోలీసులు భగ్నం చేశారు. బుధవారం యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముత్తుకూరు రోడ్డు సెంటర్లో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు నిరసన జాగరణ చేపట్టనున్నట్లు పిలుపు నిచ్చింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ముత్తుకూరు రోడ్డు సెంటర్లో భారీగా మోహరించారు. నిరసన జాగరణ కార్యక్రమం చేపట్టేందుకు వచ్చిన ఉపాధ్యాయులను ముందుగా ప్రకటించిన విధంగా కాకుండా నగరంలోని యుటిఎఫ్ కార్యాలయానికి చేరుకొని నిరసన జాగరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్ళ కాలం నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అందజేయాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. ఉద్యోగుల ఉపాధ్యాయుల దాచిపెట్టు కున్నటువంటి పొదుపు మొత్తాన్ని ప్రభుత్వం వాడుకోవడం దారుణమన్నారు. ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రమణ్యం, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చలవాది శర్మ వీవీ శేషులు జిల్లా ఉపాధ్యక్షులు ఎం సి అచ్చయ్య విజయ్ కుమార్ కోశాధికారి మురళీధర్ రావు జిల్లా కార్యదర్శులు నాగిరెడ్డి భాజావలి సురేంద్ర హరిబాబు రమాదేవి పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి
ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజాస్వామ్య భారత దేశంలో ఓటు విలువను గుర్తించి, అర్హులైన 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పకుండా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కమిషనర్ హరిత తెలిపారు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన ఎస్‌వీఈఈపి (సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ప్రోగ్రాం ద్వారా జాతీయ ఓటర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా రావూస్ విద్యా సంస్థలో ఓటరు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తిని యువత కలిగి ఉండాలని తెలిపారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
బ్రోచర్ ఆవిష్కరణ


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: ఎపిఎస్‌ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర 12వ మహాసభలు డిసెంబరు 15,16,17 తేదీల్లో మూడు రోజులపాటు నగరంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కల్లూ సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 44 ఏళ్లుగా సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ప్రయాణికుల పరిరక్షణ కోసం ఎస్‌డబ్ల్యుఎఫ్ అనేక పోరాటాలు చేస్తుందన్నారు. నగరంలో రెండు సార్లు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర మహాసభలు దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ప్రస్తుతం మూడో సారి రాష్ట్ర 12వ మహాసభల నిర్వహణకు నెల్లూరు ఆతిథ్యం ఇస్తుందన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించి.. దానికి భిన్నంగా ఉద్యోగుల సర్వీసును అబ్జర్వ్ చేశారన్నారు. ప్రభుత్వ విధానాలు ఆర్‌టిసికి ఏవిధంగా నష్టం చేకూర్చుతున్నాయో, ప్రపంచ బ్యాంకు ఒప్పందాలు ఎంత ప్రమాదకరమైనవో, ఆర్‌టిసిలో నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి అసలు కారణాలు ఏమిటో చర్చించి కార్మికులను చైతన్య పరిచి నష్టదాయకమైన విధానాలను అడ్డుకోవడంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. నగరంలో జరగనున్న 12వ మహాసభలు రానున్న రెండు సంవత్సరాల సమయంలో ఉద్యోగుల, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించేందుకు దోహద పడతాయన్నారు. ఈ మహాసభలకు ఆర్‌టిసి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపు నిచ్చారు. చివరగా ఎస్‌డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర12వ మహాసభల బ్రోచర్స్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ ఎస్‌కె ఖాజావల్లి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. రాజశేఖర్,ఎ. కష్ణయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ వి. కష్ణారావు, జిల్లా పబ్లిక్ సెక్రటరీ టి. దశరథ, డిపో నాయకులు యు. వెంకటేశ్వర్లు, జయరామ్,ఎన్.పంటయ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పట్ల నిర్బంధ వైఖరి విడనాడాలి
ఉపాధ్యాయ ఎంఎల్‌సి పీడీఎఫ్ అభ్యర్థి పి బాబురెడ్డి


పి బాబురెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతూనే ఉపాధ్యాయులు పట్ల తీవ్రమైన నిర్బంధం మోపుతుందని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, తూర్పు రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి.బాబురెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయులు తాము దాచుకున్న పి.ఎఫ్, ఎ.పి.జి.ఎల్.ఐలకు సంబంధించి రూ. వందల కోట్లు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. రిటైర్ అయిన వారికి ట్రెజర్లు, డిఎ అరియర్స్, సరెండర్ లీవు, మెడికల్ బిల్స్ తో సహా రిటైర్మెంట్ అరియర్స్ చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ ధర్నా చేపడితే అరెస్టులు చేయడమే కాకుండా ధర్నాకి చేరుకున్న రాష్ట్ర నాయకులు, ఎంఎల్‌సిలను అక్రమ పద్ధతుల్లో అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపడం సరికాద న్నారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి చెల్లించాల్సిన బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాజాగా ప్రభుత్వం ప్రత్యేకమైన గెజిట్ ద్వారా ఉపాధ్యాయులు కేవలం అకడమిక్ విషయాలపైనే దృష్టి కేంద్రీకరించాలని, బోధనేతర పనులు తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బోధనకు తీవ్ర ఆటంకంగా ఉంటూ ప్రతిరోజూ పాఠశాలల్లో టార్చర్ గా మారిన యాప్‌లను రద్దు చేయాల న్నారు. వివిధ రకాల నిర్మాణ పనుల బాధ్యత నుండి ప్రధాన పాధ్యాయులను, ఉపాధ్యాయులను తొలగించాలన్నారు. ఉపాధ్యాయులకు భారంగా మారిన బోధనేతర పనులు తొలగించకుండా, కేవలం జాబ్ చార్ట్ లో లేని ఎన్నికల డ్యూటీలు, పదేళ్లకోసారి జరిగే జనగణన కార్యక్రమాలను తొలగించడంలో ఆంతర్యమేమిటో చెప్పాలన్నారు. ఎన్నికల డ్యూటీలు ఉపాధ్యాయలకు లేకుండా చేయడం వెనక ఉద్దేశ్యం ఏమిటని ఉపాధ్యాయుల్లో చర్చ జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పుడైనా ప్రజాస్వామ్యయుతంగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కారంపై దృష్టిసారించాలన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి
వెంకటాచలం : ఈనెల 9వ తేదీలోపు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్ల నమోదుకు అవకాశముందని తహశీల్దార్ నాగరాజ్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదుకు ఫారం 18, ఉపాధ్య ఓటర్ నమోదుకు ఫామ్ 19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ముసాయిదా జాబితా ఎంఇఒ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు.

ఘనంగా ఇరుముడి కార్యక్రమం
ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానానికి తరలివెళ్లే అయ్యప్ప మాలాధారులకు బుధవారం కందుకూరులోని అయ్యప్ప స్వామి గుడిలో వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నేతలు అయ్యప్పమాల ధరించిన 41 రోజుల పాటు దీక్షలు చేబూని ప్రతిరోజూ పూజలు నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పాల్గొన్నారు

'కోటంరెడ్డి'కి పరామర్శ
ప్రజాశక్తి -కందుకూరు : ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టిడిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని కందుకూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలెపాటి సుబ్బానాయుడు బుధవారం పరామర్శించారు. పరామర్శించినవారిలో గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కల్లూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ
ప్రజాశక్తి -గుడ్లూరు : కూలి రేటు పెంచాలని.. భూమి పంచాలనే నినాదం తో వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలు డిసెంబరు 8, 9, 10 తేదీల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గుడ్లూరు మండల కేంద్రంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. దామా కిష్టయ్య, యం. జాలయ్య, ఎన్.తిరుపాలు ,ఆర్.శివరామి రెడ్డి, డి.రాము ,ఎస్.కె మస్తాన్ ఉన్నారు.కందుకూరు ప్రాంతాం లోని వ్యవసాయ కూలీల ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు కోరారు.

ఇదేం ఖర్మ.. పోస్టర్ ఆవిష్కరణ
ప్రజాశక్తి -కందుకూరు : వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ఉద్దేశ్యంతో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్న పేరుతో టిడిపి సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందుకు సంబంధించిన పోస్టర్‌ను కందుకూరు నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గోడ పత్రిక, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'టిఆర్‌ఆర్'లో స్పాట్ అడ్మిషన్లు
ప్రజాశక్తి -కందుకూరు : ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని డిగ్రీ లో చేరాలనుకునే విద్యార్థులకు నేటి నుంచి కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు, చుట్టుపక్కల గ్రామాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

'వంగర' సేవలు అభినందనీయం
ప్రజాశక్తి -కందుకూరు : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాచవరం హెచ్‌పిలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన వంగర మాధవరావు ఉదోగ్య విరమణ సన్మానం మండల విద్యావనరుల కేంద్రం కందుకూరులో బుధవారం జరిగింది. ఎంఇఒ ఎస్.వెంకటేశ్వర నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్రెపాటి మాల్యాద్రి యూని యన్ నాయకులు మురళీకష్ణ, వెంకటేశ్వర్లు, కష్ణయ్య ,రమణయ్య, బడే సాహెబ్ ,వెంకట్రావు, అబ్దుల్లా, కష్ణారెడ్డి పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ మాధవరావు 33 ఏళ్ల సర్వీసులో ఉపాధ్యాయునిగా విశేషమైన సేవలందించారన్నారు. కాంప్లెక్స్ చైర్మన్ మాల్యాద్రి మాధవరావు సేవలను కొనియాడారు. అనంతరం మండల విద్యాశాఖ, వివిధ యూనియన్ నాయకులు ,ఉపాధ్యాయులు ,మండల కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో వంగర మాధవరావును ఘనంగా సన్మానించారు.


మాట్లాడుతున్న ఎంఇఒ వెంకటేశ్వర నాయక్

బ్లాక్‌స్పాట్ల వద్ద అప్రమత్తత అవసరం : ఎస్‌పి
నెల్లూరు : ప్రజల ప్రాణాలు కాపాడటం.. రోడ్డు ప్రమాదాలను నియంత్రిండం పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ముఖ్యంగా బ్లాక్‌స్పాట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్‌పి సిహెచ్ విజయరావు కోరారు. బుధవారం ఎస్‌పి కార్యాలయంలో జిల్లాలోని 7 రోడ్డు సేఫ్టీ బృందాలు, పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి నిర్వహించోయే ఫేస్ వాష్ కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. విధినిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్ప్ లైన్ ల ద్వారా అందే కాల్స్ కు వెంటనే స్పందించాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని రక్షించాలని, హైవేల మీద, డాబా హోటల్స్ వద్ద ఎట్టి పరిస్థితులలో వాహనాలు రోడ్డు మీద పార్కింగ్ చేయరాదన్నారు.

ఆర్‌పిఐ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక
ప్రజాశక్తి-నెల్లూరు : ఆర్‌పిఐ జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. స్థానిక గాంధీ బొమ్మ ఆర్ పి ఐ జిల్లా కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా కొవ్వూరు సురేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా మాల కొండయ్య, బత్తల. మధు, మహదేవా, సుబ్బారావు, రామయ్య ,ఎస్.కె. నాగూర్), జిల్లా కార్యదర్శులుగా గంటాజాన్ కిరణ్, పాండు రంగారావు, వల్లూరు ,ధనుంజయ, ఒజిలి,భాస్కర్, కార్యనిర్వ హణ కార్యదర్శిగా నేనావత్ రవికుమార్ అధికార ప్రతినిధులుగా ఎన్నికయ్యారు.

పరిహారం అందజేయాలి
ప్రజాశక్తి-నెల్లూరు : వంట గ్యాస్ లీక్ అయ్యి మంటలు సంభవించి వస్తువులు కాలిపోయిన బాధితుడికి రూ. 3.83 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమిషన్ ప్రెసిడెంట్ జింకా రెడ్డి శేఖర్ బుధవారం తీర్పునిచ్చారు. ఈ మేరకు ఐసీఐసీఐ లంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశిస్తూ తీర్పు ఇచ్చారు. ఆత్మకూరు జే ఆర్ పేటకు చెందిన మాడపర్తి కిషోర్ ఇంటిలో 2017 డిసెంబర్ 16న ఇండెన్ గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించి వస్తువులు కాలిపోయాయి. తమకు నష్టం కలిగినందుకు ఐసీఐసీఐ లంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి రూ.5.63 లక్షల నష్ట పరిహారం అందించాలని వినియోగదారు ల కమిషన్ ను ఆశ్రయించారు. ఈ మేరకు తీర్పు వచ్చింది.

టిడ్కో ఇళ్లను ఎప్పుడు అప్పగిస్తారు ?
టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి 'ఇంటూరి'



ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని ఉప్ప చెరువు ప్రాంతంలో టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర నాయకులు బుధవారం పరిశీలించారు. అక్కడే లబ్ధిదారులతో మాట్లాడి వారి బాధలు విన్నారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ సొంత గూడు లేని నిరుపేదల కోసం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1408 టిడ్కో ఇళ్లను మంజూరు చేశారన్నారు. దాదాపు పాతిక ఎకరాల్లో అన్ని వసతులతో జి ప్లస్ త్రీ మోడల్లో ఇళ్లు నిర్మించారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చేనాటికే 90 శాతం పనులు కూడా పూర్తయ్యాయన్నారు. వైసిపి రాగానే కావాలనే లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలిపివేసిందని విమర్శించారు. మరోవైపు గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లను మార్చి వేరే వారి పేర్లు చేర్చేందుకు వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే దానిపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని నాగేశ్వరరావు హెచ్చరించారు. ఇళ్లు తమకు అప్పగించకపోయినా, రుణాల పేరుతో బ్యాంక్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ మహిళా కమిటీ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ రాజ్యం, కల్లూరి శైలజ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివా సరావు, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, తెలుగు అధ్యక్షుడు సవిడి బోయిన వెంకట కష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, బీసీ సాధికార సమితి నెల్లూరు పార్ల మెంట్ కన్వీనర్ పసుపులేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కారు ప్రమాదానికి పోలీసులే కారణమా..?
ప్రజాశక్తి -కందుకూరు : సింగరాయకొండ మండలం కనుమళ్ళ వద్ద ఆదివారం రాత్రి జరిగిన కారు ప్రమాదానికి కారణం పోలీసులేనని గాయపడిన వ్యక్తి పల్లా మహేష్ సింగరాయకొండ పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. కందుకూరుకు చెందిన పల్లా మహేష్ ,ఎం వర్షిని ఆదివారం రాత్రి కారులో కందుకూరు నుంచి కందుకూరు సింగరాయకొండ మధ్యలో పలుకూరు అడ్డరోడ్డు వద్ద మహేష్, వర్షినిలు కారులో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. వీళ్ళిద్దరూ మాట్లాడుకుంటున్న సమయంలో కందుకూరు రూరల్ ఎస్‌ఐ సిబ్బందితో. అక్కడికి చేరుకున్నారు. వారిద్దరిని విచారిం చారు. వారు భార్యాభర్తల కారని, ఆయన తెలుసుకున్నారు. ఇద్దరిని పోలీసు కోణంలో విచారించాడు. పల్లా మహేష్ కందుకూరులో ఒక పలుకుబడి కలిగిన వ్యక్తి. అతను మరో మహిళతో అక్కడ ఉన్నాడని తెలిస్తే పోలీసు కేసు అయితే ఇబ్బందని తెలుసుకున్నాడు. పోలీసులతో బతిమిలాడుకున్నాడు. పోలీసులు ఎంతకీ వినకపోవడంతో కారు తాళాలు తీసు కునేందుకు పోలీసుల ప్రయత్నం చేశారు. అప్పటివరకు ఎనక సీట్లో కూర్చొని ఉన్న వర్షిని ముందు సీట్లోకి వచ్చింది. కారు డోర్ కూడా పూర్తిస్థాయిలో వేయలేదని, అక్కడ నుంచి కారును వేగంగా నడుపుతూ పలుకూరు అడ్డరోడ్డు కనుమళ్ల మధ్యలో ఓ మోటార్ బైక్‌ను, ఓ బస్సు ను ఢీకొట్టబోయానని, అది తప్పించుకొని వచ్చి చెట్టును ఢీకొట్టానని మహేష్ తెలిపారు. పోలీసులు వస్తున్నారని భయంతో వేగంగా వెళ్తున్న క్రమంలో చెట్టు ఢీకొట్టానని చెప్పారు. ఈ రోడ్డు ప్రమాదం లో వర్షిని మరణానికి, కారణం తాను గాయపడడానికి కారణం కందుకూరు రూరల్ ఎస్‌ఐ కారణమని సింగరాయకొండ పోలీసులకు వివరించినట్లు తెలిసింది. ఈ వివరాలు తీసుకున్న సింగరాయకొండ పోలీసులు మరోసారి మళ్లీ విచారణ మొదలుపెట్టారు. మరోసారి కూడా అదే విషయాన్ని పల్లా మహేష్ పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. ఈ రోడ్డు ప్రమాదానికి కారణము, మహిళ మతి చెందడానికి కారణము కందుకూర్ రూరల్ ఎస్‌ఐ కారణమని, దీనికి పోలీసుల వ్యవహ రించిన తీరే కారణమని. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు. ఉన్నతాధికాలకు సమాచారం ఇవ్వడంతో. అటు నెల్లూరు జిల్లా. ఇటు ప్రకాశం జిల్లా పోలీసులు. పల్లా మహేష్ చికిత్స పొందుతున్న. ఒంగోలు సంఘమిత్ర ఆసుపత్రికి వెళ్లారు. పల్లా మహేష్ తో రాజీ ప్రయత్నం మొదలు పెట్టారు. వృథాగా ఒక మహిళ ప్రాణాలు పోయాయని దానికి కారణమైన వారిని శిక్షించాలని మహేష్ కోరారు. పోలీసులు అత్యుత్సాహమే కారణంగా ఈ ప్రమాదం జరిగిందని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సింగరాయకొండ పోలీసులు పల్లా మహేష్ వివరాలను తీసుకున్నారు. కందుకూరు రూరల్ ఎస్‌ఐ ఉద్యోగ భాద్యతలు చేపట్టిన నాటి నుండి వివాదాలకు కేరాఫ్‌గా ఉన్నట్లు కందుకూరు పట్టణంలో చెర్చ జరుగుతుంది.


గాయపడ్డ వ్యక్తి. మృతిచెందిన మహిళ మహిళ


ప్రమాదానికి గురైన కారు

'ప్రకాశం' పీజీ విద్యార్థులకు ఉద్యోగ భరోసా
ప్రజాశక్తి -కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ విద్యార్థులకు దీటుగా పీజీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతామని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభయం ఇచ్చారు. తొలి సంవత్సరం ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థుల తరగతులను బుధవారం పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డిగ్రీ తర్వాత పీజీ కోర్స్ కావడంతో విద్యార్థులలో సాధారణంగా ఉదాసీనత ఉంటుందన్నారు. విద్యార్థులు ఉదాశీనతను విడనాడి కోర్సులో ఉన్నతంగా నైపుణ్యాలను మెరుగుపరచు కోవాల న్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ 24/7 విద్యార్థుల కోసం పరిశ్రమించే యాజమాన్యం, అధ్యాపకులు తమ కాలేజీ ప్రత్యేక తగా పేర్కొన్నారు. కాలేజీ టెక్నికల్ డైరెక్టరుగా డాక్టర్ విజయ బాధ్యతలు తీసుకున్న తర్వాత కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా వస్తున్నాయన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ సి.హెచ్. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, ఎం.సీ.ఏ హెచ్.ఓ.డి ఎంఎం.రాయుడు, ఎం.బీ.ఏ.ఇన్‌చార్జిలు కె.పావని, దస్తగిరి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మానుగుంట
ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేస్తున్నా, కొంత మంది రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేయడం సరికాదని ఎంఎల్‌ఎ ఎం మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన లింగసముద్రం-1 సచివాలయం పరిధిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందుతూనే కొందరు విమర్శలు చేస్తున్నారన్నారు. ఇత పార్టీలకు చెందిన వారు కూడా ప్రభుత్వ పథకాలు పట్ల సంతోషంగా ఉన్నా బయటకు మాత్రం చెప్పడానికి ఇష్టపడటం లేదన్నారు. ఆయన తహశీల్దార్ కార్యలయంలో పలు అర్జీలను స్వీకరించారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, వైసిపి మండల మీడియా అధికార ప్రతినిధి వరికూటి కృష్ణారెడ్డి, తహశీల్దార్ సుధాకర్,ఎంపిడిఒ చంద్రసేన్, లింగసముద్రం సర్పంచ్ పులి రాఘవులు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి, వైసిపి నేతలు సూరం కొండారెడ్డి,మాజీ ఎంపిపి పూరిమిట్ల బాల కోటయ్య, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, వెన్నపూసబ్రహ్మారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



ఉలవపాడులోనే
ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని కొనసాగించాలి : సిఐటియు
ప్రజాశక్తి -కందుకూరు : ఐసిడిఎస్ ఉలవపాడు సెక్టార్ కార్యాలయాన్ని యథా తథంగా అక్కడే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు సిహెచ్. ఇందిరావతి అధ్యక్షత వహించింది. సిఐటియు జిల్లా కార్యదర్శి జివిబి కుమార్,ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు మాట్లాడారు. జివిబి కుమార్ మాట్లాడుతూ ఉలవపాడు కార్యాలయం 307 అంగన్వాడీ సెంటర్లు 5 మండలాల పరిధిలో ఉండేదనా్రు. జిల్లాల పునర్విభజన అనంతరం శింగరాయకొండ, జరుగుమల్లి మండలాలు ప్రకాశం జిల్లాలోకి వెళ్లాయన్నారు. 3 మండలాలతో 181 సెంటర్లతో ప్రస్తుతం ప్రాజెక్టు కార్యాలయం ఉందన్నారు. 100 ంటర్లు ఉంటే ప్రాజెక్టు ఆఫీస్ ఉండొచ్చనే నిబంధనలు ఉన్నప్పటికీ, ఏకపక్షంగా ప్రాజెక్టు ఆఫీసును కందుకూరుకు తరలించాలనే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. నిర్ణయాన్ని పున: పరిశీలించి ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఉలవపాడులోనే కొనసాగిం చాలన్నారు. సిఐటియు ఉలవపాడు, గుడ్లూరు, లింగ సముద్రం, కందుకూరు మండల అధ్యక్షులు వాకా.లాతారెడ్డి, ఎస్‌కె. పద్మజ, బి మార్తమ్మ, ఎస్‌కె సల్మా, సెక్టార్ లీడర్లు డి రమాదేవి తదితరులు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీలు సిహెచ్.రమాదేవి ఐ.దేవరాజితం, నిర్మల, కె శారద, పద్మజ, సుగుణ, సిహెచ్ ప్రభావతి పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

కార్మిక సమస్యలపై పోరాటం
తోటపల్లిగూడూరు : వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలి పుల్లయ్య పిలుపు నిచ్చారు. డిసెంబర్ 8,9,10 తేదీల్లో జరిగే గ్రామ సభలు, 29న జరిగే రాష్ట్ర మహా సభలను పురస్కరించుకొని బుధవారం మండలం కమిటీ ఆధ్వర్యాన నరుకూరులో ప్రత్యేక సమావేశం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉంద్రాళ్ల శీనయ్య, పచ్చా మధుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పుల్లయ్య, అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్యలు పాల్గొన్నారు. పుల్లయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని, పేదలకు భూములు పంచాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు కాల్తిరెడ్డి రమణమ్మ, నక్కా రాధయ్య, ఆటో యూనియన్ నాయకులు కృష్ణ దయాకర్, మల్లి పాల్గొన్నారు. తొలుత వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఉన్నత విద్య కల్పనే ముఖ్యమంత్రి ధ్యేయం



ప్రజాశక్తి-ఉదయగిరి : పేదరికం పిల్లల చదువులు తల్లులకు భారం కాకూడదనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక బిట్-1 సచివాలయ ఆవరణంలో రైతు భరోసా కేంద్రంలో ముఖ్యమంత్రి మదనపల్లిలో ప్రారంభిస్తున్న జగనన్న విద్యా కానుక కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యా కానుక ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారని అందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని జగనన్న విద్యాకానుక కింద విడతగా నాలుగు కోట్ల నాలుగు లక్షల 35వేల 41 రూపాయల చెక్కును విద్యార్థులకు అందజేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య వైద్యం వ్యవసాయం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రి విద్యార్థుల చదువులు పేదరికానికి అడ్డుకాకూడదు ఉండేందుకు అమ్మఒడి, నాడు-నేడు కార్యక్రమాలతో గ్రామాలలో పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం వంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతూ ప్రతి ఒక్కరికీ విద్యనందిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎస్‌టియు ఆదిలక్ష్మి, సిబ్బంది, ఎంఎల్‌సిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, ఎమ్ఈఒ, ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ అక్కిభాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్లి ఎహ్సాన్, ఇఒ నరసయ్య, జెఎసిఆర్‌డి మల్లికార్జున, సర్పంచ్‌లు కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, గౌస్ మొహిద్దీన్, నాయకులు కల్లూరి కృష్ణారెడ్డి, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుపై ఆసక్తి పెంచాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యార్థులలో ఉత్తమ అభ్యాసనాభివృద్ధిని పెంపొందించేందుకు జీవ శాస్త్ర ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్టడీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని అప్పసముద్రం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయుల సహకారంతో ఆగస్టు నుండి అన్ని తరగతులకు సాయంత్రం స్టడీ అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులలో మరింత విద్యను అభ్యసించేందుకు అదనంగా విద్యార్థుల ఉత్తమ అభ్యాసనాభివృద్ధి కోసం ఉపాధ్యాయుల అభిప్రాయం మేరకు సోమవారం నుండి ప్రారంభించామన్నారు. అందులో భాగంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ గెలుపునకు కృషి..

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : జనసేన పార్టీకి ఓటు వేసి పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రిని చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు చేపట్టిన పవనన్న ప్రజాబాట కార్యక్రమం బుధవారం 29వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ పరిధిలోని ఉలవపల్లి, సోమశిల రోడ్డు ప్రాంతాలలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా ఉలవపల్లి ప్రాంతంలో డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల వంటి కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను గురవుతున్నారని తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్ర, నాగరాజు, తిరుమల, అనిల్, హరిబాబు, హజరత్, తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పంచాయతీ కార్యదర్శులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆత్మకూరు స్పెషల్ ఆఫీసర్‌గా నియమించబడిన జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.చిరంజీవి తెలిపారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని, ముఖ్యంగా శానిటైజేషన్ విషయాలు శ్రద్ధ చూపాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా హౌసింగ్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆయన కోరారు. ఎస్.డి.జి, ఆయుష్మాన్ భారత్ సర్వేలను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంపిడిఒ సి.శ్రీనివాసులు, మండల ఆర్డబ్ల్యూఎస్ ఇఇ ఎస్.వెంకటేశ్వర్లు, పి.ఆర్ ఎఇ జయరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూరు స్పెషల్ ఆఫీసర్‌కు సన్మానం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం స్పెషల్ ఆఫీసర్‌గా నియమించబడిన నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.చిరంజీవిని సన్మానించారు. ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి బుధవారం విచ్చేసిన సందర్భంగా ఆయను సన్మానించారు. సన్మానించిన వారిలో అధ్యక్షులు కేత వేణుగోపాలరెడ్డి, అప్పారావుపాలెం వైసిపి నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, ఎంపిడిఒ సి.శ్రీనివాసులు, కరటంపాడు వైసిపి నాయకులు వల్లభనేని రాజేంద్రనాయుడు ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్లు



ప్రజాశక్తి-సీతారామపురం : నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బసినేనిపల్లి, బాలయపల్లి, అయ్యవారిపల్లి, సింగారెడ్డిపల్లి, సీతారామపురం సచివాలయాల్లోని సిబ్బందితో హౌసింగ్ ఎఇ రామకృష్ణ అవగాహన కల్పించారు. లేఅవుట్లలో పట్టాలు ఇచ్చిన వారి వివరాలను సేకరిస్తే వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచి ఇళ్లు కట్టుకోవడానికి అనుమతులు వచ్చిన వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వివిఒలు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

యువతరానికి స్ఫూర్తి 'ఫ్రెండ్స్' ఫౌండేషన్

ప్రజాశక్తి-కావలి : విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించేందుకు వ్యాస రచన లాంటి కార్యక్రమాలు ఎంతో మంచిదని ఆర్.డి.ఒ. శీనా నాయక్ పేర్కొన్నారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలతో పాటు హాస్టల్ విద్యార్థులకు ట్యూషన్ పాయింట్స్ నిర్వహించడం పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇటీవల నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీలో బ్రాహ్మణక్రాక జిల్లా పరిషత్ హై స్కూల్, విద్యార్థిని కె.అక్షయ ప్రథమ విజేతగా నిలిచింది. బుధవారం విజేతకు ఆర్.డి.ఒ. శీనానాయక్ ప్రశంసాపత్రం, మెమెంటో, మెడల్, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మహేష్, వినయ్, హరి, సంస్థ గౌరవ సలహాదారు అన్నవరం హనుమకుమార్, ఉపాధ్యాయులు రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని సింగారెడ్డిపల్లిలో గురువారం ఉదయం 8 గంటలకు ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతి కుమారి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ చింతరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వాహనాలు వేలం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కారణాలతో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలను ప్రభుత్వ ఆదేశం మేరకు వేలంపాట వేశారు. ఈ వేలంపాట ఎక్సైజ్ డిఎస్‌పి కృష్ణ కిషోర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ వేలంపాటలో ప్రజలు బైకులు, ఆటోని పోటీగా పాడుకున్నారు, కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు శ్రీధర్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

నీటిలో పడి వ్యక్తి మృతి



ప్రజాశక్తి-కావలి : బహిర్భూమికి వెళ్లి కాలుజారి నీటిలో పడి, వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె సమీపాన చోటుచేసుకుంది. మృతుడు కావలి టౌన్, సంకులవారి తోట నివాసి, చప్పబోయిన వెంకటరమణయ్య (47) గొర్రెలు కాసుకొని జీవిస్తున్నట్లు గుర్తించారు. ఆయనకు ముగ్గురు పిల్లలు సంతానముండగా, అందరికీ పెళ్లిళ్లు అయినట్లు, మృతుడు భార్య విజయమ్మ ఇటీవల కాలి వాపు అమ్ముతున్నట్లు, తెలియవచ్చింది. మృతుడు వెంకటరమణయ్య రెండు రోజుల కిందట గొర్రెలు తోలాలని వెళ్లాడు. కుటుంబసభ్యులు తెలిపారు. వాటిని బుధవారం ఉదయం 8 గంటల సమయంలో కావలి మండలం మోర్ల పడ్డ ప్రాంతాల్లో గొర్రెల ఆచూకీ కోసం వెతుకుతూ బహిర్భూమికి వెళ్లి నీటిలో పడి చనిపోయినట్లు మృతుని కుమారుడు ప్రసాద్ రిపోర్టు ఇచ్చారు. రూరల్ ఎస్.ఐ. వీరేంద్ర బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులు అరెస్టు

- రూ.8లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-కోవూరు : మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా మోటార్ వెహికల్, ఇళ్లల్లో దొంగతనాలు చేసే వ్యక్తులను కోవూరు పోలీసులు బుధవారం పట్టుకున్నారు. వారి దగ్గర నుండి మోటార్ సైకిళ్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కోవూరు పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రిపూట దొంగతనాలు, ఇళ్లు ముందు పార్కింగ్ చేసి ఉన్న మోటార్ సైకిళ్లను బోర్ చేస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్నామన్నారు. దొంగలను పట్టుకున్న పోలీసులను అభినందించారు. నిందితులను పట్టుకుని వాళ్ల దగ్గర నుంచి మూడు లక్షల విలువ గల బంగారం, ఐదు లక్షల విలువ గల మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులను ఛేదించిన సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వరరావు వారి సిబ్బందిని అభినందించి సిబ్బందికి బహుమతులు నగదు అందజేశారు.

ఉద్యోగులపై ప్రభుత్వం నిరంకుశ వైఖరి



నిరసన వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ వైఖరిని ఖండిస్తూ బుధవారం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరసన చేపడుతున్నట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.శివప్రసాద రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ తలపెట్టిన ధర్నాకు ముంద స్తుగా అనుమతులు ఇచ్చి ఉదయం రద్దుచేసి ఎక్కడికక్కడ ఉపాధ్యాయులపై బైండోవర్ కేసులు పెట్టడం దారుణమన్నారు. 250 మంది ఉపాధ్యాయులపై అక్రమ కేసులు బనాయించి అప్రజా స్వామికంగా ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం దానికి నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం వాళ్లకు రావాల్సిన అరియర్స్‌ను చెల్లించ లేదని 22వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసినట్లు తెలిపారు. కానీ చేసినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించ లేదన్నారు. చర్యలు తీసుకుపోక పోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 30వ తేదీన ధర్నా కార్యక్రమానికి అనుమతునిచ్చి మళ్లీ తొలగించి, ఈ విధంగా ఉపాధ్యాయులను అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని తెలియజేశారు. అందుకు నిరసనగా ఆత్మకూరు పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆత్మకూరు ప్రాంతీయ మండలాలన్నీ కలిసి యుటిఎఫ్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నాయకులపై బైండోవర్ కేసులు పెట్టడం దుర్మార్గం

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం ప్రభుత్వ వ్యతిరేక చర్యల పట్ల తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి జిల్లా, మండల స్థాయి కార్యకర్తలకు బైండోవర్ నోటీసులు ఇవ్వడంపై నిరసనను తెలియజేస్తున్నామని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. విజయవాడలో రాష్ట్ర ధర్నా కార్యక్రమానికి అనుమతి ఇచ్చినట్లే ఇచ్చి, జిల్లాలోని అనేక మండలాలలో ఈ విధంగా బైండోవర్ నోటీసులు ఇవ్వడం ఏమిటని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి, ఎస్‌కే ఖాజావలి ప్రశ్నించారు. రాత్రి 9:30 గంటల సమయంలో ఇళ్లకు వచ్చి ధర్నాకు వెళ్ల వద్దంటూ బైండోవర్ నోటీసులు ఇవ్వడం అమానుష చర్యగా ప్రకటిస్తున్నారు. కోవూరు ఎస్ఐ వెంకటేశ్వరరావు, విడవలూరు మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్‌కి, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, ఖాజావలికు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. దీనికి ప్రతి చర్యగా ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని, వివిధ ప్రజా సంఘాలను కూడా కలుపుకొని పోరాటం చేస్తామని తెలియజేశారు.



కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-కొండాపురం



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు నేతలు పేర్కొన్నారు. బుధవారం కొండాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ ఆవరణంలో మమత అధ్యక్షతన సిఐటియు ప్రథమ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రెహానాబేగం, సిఐటియు జిల్లాకార్యదర్శి కె.పెంచలనరసయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశ, పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్కీం వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పక్కనే ఉన్న చింతలదేవిలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి వారాంతపు సెలవులు అమలు చేయాలని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సంఘం సిఐటియు అని, కొండాపురం మండలంలో సిఐటియుని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 11, 12 తేదీలలో ఆత్మకూరులో జరిగే సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 15 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీదేవి, శాంతమ్మలను, కోశాధికారిగా బి.లక్ష్మిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కొండయ్య, రవి, మమత, ఈశ్వరమ్మ, రజిని, తదితరులున్నారు.

'ఇదేమి ఖర్మ'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలపై టిడిపి చేపడుతున్న 'ఇదేమి ఖర్మ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న, మండల బిసిసెల్ అధ్యక్షులు బడబాగ్ని నరసింహారాజు పేర్కొన్నారు. డిసెంబర్ 2 శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక పాతబస్టాండ్ సెంటర్ నుండి ప్రజలను చైతన్య పరుస్తూ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు, మాజీ ఎంఎల్ఎ కంభం విజయ రామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పి.చెంచలబాబు యాదవ్ హాజరవుతారని తెలిపారు. మండలంలోని టిడిపి రాష్ట్ర, జిల్లా, మండల, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ కమిటీ అధ్యక్షులు, ఎన్‌టిఆర్ అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

గ్రంథాలయంలో దొంతు శారద సందర్శన



ప్రజాశక్తి-కావలి : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద బుధవారం అకస్మికంగా కావలి ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత, తరచూ గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను, పెంపొందించుకోవాలన్నారు. పోటీ పరీక్షల్లో ఉన్నత ఉద్యోగాలు పొందాలని కోరారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా వారు గ్రంథాలయాలు పరిశీలించి, గ్రంథాలయ అధికారి సునీతను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సామాజికవేత్త ఎం.మాలకొండారెడ్డి, చైర్‌పర్సన్ దొంతు శారదకు విలువైన పుస్తకాన్ని అందజేసి, అభినందనలతో ప్రశంసించారు.

పందులను దూరప్రాంతాలకు తరలించాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రజలందరూ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా పరగణించి పందులను దూరప్రాంతాలకు తరలించాలని పట్టణ వైసిపి కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వాటిని తరలించే క్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. ఆత్మకూరు ఎంఎల్ఎగా మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికైన అనంతరం జరిగిన సమావేశంలో ప్రధాన అజెండాగా పందుల నివారణపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆ సమయంలో మున్సిపల్ అధికారులు పందుల పెంపకం దారులతో సమావేశాలు నిర్వహించి పందులను సాధ్యమైనంత త్వరగా పట్టణంలో నుంచి తరలించాలని కోరారు. అనంతరం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి పందుల సమస్యలను పరిష్కరించాలని పలువురు ప్రజలు మరల ఆయన దృష్టికి తీసుకురావడంతో అధికారులను వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో కౌన్సిల్ సమావేశంలో ఆమోదించిన అనంతరమే మున్సిపల్ కమిషనర్, అధికారులు పందులను తరలించేందుకు సమాయత్తమవుతున్న తరుణంలో 20వ వార్డు కౌన్సిలర్ ఈ విధంగా వారిని అడ్డగించడం ఎంతమాత్రమూ సబబు కాదన్నారు. మున్సిపల్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించే సమయంలో 20వ వార్డు కౌన్సిలర్ అడ్డగించడం ఆయన స్వార్థం కోసమే మాత్రమే జరిగిందని తెలిపారు. మున్సిపల్ పట్టణ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రధాన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటే ఇలా అడ్డగించడంతో అతనిపై పార్టీ పరంగా చర్యలు తీసుకునేందుకు ఎంఎల్ఎ దృష్టికి తీసుకు వెళ్తున్నామన్నారు. అంతేకాక మున్సిపల్ పరిధిలో పందులు వారికోసం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో ఇప్పటికే 70 ప్లాట్లుగా ఏర్పాటు చేసి ఉన్నారు కానీ పందుల పెంపకం దారులు 50 కుటుంబాల వారు మాత్రమే ఉన్నారన్న విషయం అందరికీ తెలుసన్నారు. కానీ 200 కుటుంబాలు ఉన్నట్లుగా ప్రలోభ పెట్టి మున్సిపాలిటీ నుంచి వెళ్లకుండా ఇలాంటి పనులు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్లాట్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ఎంఎల్ఎతో మాట్లాడే చర్యలు చూసుకుంటామని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు. వైస్ చైర్మన్ షేక్ సర్దార్, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, శివారెడ్డి, మహబూబ్ బాషా, కొండా వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, ముతివర్, సురేష్, తోకల వెంకటేశ్వర్లు, ఉల్సా పెంచలయ్య, వెంకటేశ్వర్లు, లెక్కల జైపాల్‌రెడ్డి, నాయబ్, రహమతుల్లా తదితరులున్నారు.

పందులు తరలించే వాహనాలు అడ్డగింత

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్



వాహనాలను అడ్డుకుంటున్న పందుల పెంపకందారులు

మున్సిపల్ పరిధిలోని విస్తృతంగా తిరుగుతున్న పందులను పట్టి దూరప్రాంతాలకు తరలిస్తున్న సమయంలో పందల పెంపకందారులకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆత్మకూరు పట్టణంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా, ప్రజల కోరికల మేరకు పందులు పట్టివేతకు శ్రీకారం చుట్టారు. బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో సార్లు పట్టడం మళ్లీ వదిలేయడం ఇలా జరుగుతూ వస్తుంది. పట్టణంలో పందుల వల్ల ఇబ్బందులు పడుతూ ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో భారీగా పోలీసు బందోబస్తు నడుమ ఆత్మకూరు పట్టణంలో పందులను పట్టి తరలించారు. పందులు పట్టే సమయంలో పందుల పెంపకం దారులకు పోలీసులకు భారీ వాగ్వాదం జరిగింది. కొందరు తరలించే వాహనాలన్నీ వ్యతిరేకిస్తూ వాహనాలకు అడ్డంగా ఉన్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తన వార్డు పరిధిలోని పెంపకం దారులకు మద్దతుగా 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్‌రెడ్డి వాదనకు తెగడంతో అతనిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తమ పందులను పట్టుకెళ్లడంపై వారు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఈ పందులతో చాలా తీవ్ర ఇబ్బంది పడుతున్నామని మున్సిపల్ కౌన్సిలర్ తీర్మానంలో చేసిన పట్టణంలో ఆలస్యం వహించిన ప్రస్తుతం పందులను పడుతున్నందుకు మంచి పని చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ వైసిపి పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనందరెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాపరెడ్డి, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, రాజశేఖర్, వైసిపి నాయకులు నోటి వినయ్ కుమార్‌రెడ్డి, తోకల వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలో జరుగుతున్న మనబడి నాడు-నేడు ఫేస్-2 పనులను జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనబడి నాడు-నేడు జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఎఇడబ్ల్యూ ఐడిసి ఎ శ్రీనివాసకుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.మహేంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణంపల్లి, గడ్డంవారిపల్లి, ఎంపిపిఎస్ ఉదయగిరి దళితవాడ పాఠశాలలో మనబడి నాడు-నేడు పనులకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలిం చారు. కార్యక్రమంలో ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ, ఉపాధ్యాయులున్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని బసినేనిపల్లి, సీతారామపురం, ఓగూరువాండ్లపల్లి జెడ్‌పి పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను బుధవారం క్వాలిటీ కంట్రోల్ ఎపిఇడబ్ల్యూ ఐడిసి ఇఇ శ్రీనివాస్ కుమార్, డిఇఇ మహేంద్ర పరిశీలించారు. నిధులకు సంబంధించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరతగిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్‌వలీ, ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, అంజయ్య, ఎస్.కొండయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిఆర్‌పి, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

ప్రజాశక్తి-బిట్రగుంట :



ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన నాడు-నేడు కార్యక్రమంతో రాష్ట్రంలో ఉన్న పాఠశాలలో వసతులు ప్రభుత్వం కల్పించిందని కావలి నియోజకవర్గ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బోగోలు పంచాయతీ అరవపాలెంలో జరిగిన గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తయారుచేసి మంచి విద్యను అందించడం, ప్రయివేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ కల్పించి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. విద్యకు, వైద్యానికి మంచి ప్రాధాన్యత కల్పించి పేద మధ్యతరగతి కుటుంబాల వారికి వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ గోవింద రాజులు, ఎస్ఐ చిన్న బలరామయ్య, వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్‌పిటిసి కీర్తన, మండల అధ్యక్షురాలు మేకల సుజాత, సర్పంచ్ అనిత, నాయకులు మేకల శ్రీను, ఎకె సుందర్ రాజ్, నాయబ్ రసూల్, సాల్మన్‌రాజ్, అన్ని శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పిటిసికి జెడ్‌పి చైర్మన్ పరామర్శ

ప్రజాశక్తి-అల్లూరు :



మండలంలోని ఇస్కపల్లి బిఎంఆర్ గిరిజన కాలనీకి చెందిన జెడ్‌పిటిసి సభ్యురాలు చలంచర్ల వీణమ్మ భర్త ప్రసాద్ ఇటీవల మరణించగా బుధవారం జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ గ్రామానికి విచ్చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. భర్తను కోల్పోయిన ఆమె బాధ వర్ణణాతీతమని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని వివరించారు. ఎంపిపి దర్శగుంట శశిరేఖ, వెంకయ్య తదితరులు ఉన్నారు.

రేపు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

డిసెంబర్ 2న కావలి స్పందన కళ్యాణమండపంలో జిల్లా సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.జగదీష్ హాజరవుతారని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తుందన్నారు. అక్టోబర్‌లో విజయవాడలో సిపిఐ జాతీయ మహాసభలు జరిపారని, దానిలో భాగంగా జిల్లాల వారీగా జనరల్ బాడీ సమావేశాలు, పార్టీ సమీక్ష సమావేశాలు జరుగుతున్నాయన్నారు. అలానే జగనన్న ఇళ్ల పేరుతో లబ్ధిదారులకు రూ.1,80,000 ఇస్తున్నారని దానితో ఇళ్ల నిర్మాణం కష్ట సాధ్యమన్నారు. ఇసుక, స్టీలు, సిమెంట్ ప్రభుత్వం విపరీతంగా పెంచిదని అందుకు ప్రతి లబ్ధిదారుడి ఇంటికి రూ.7లక్షలు ఇవ్వాలని డిమాం డ్ చేశారు. అలానే లబ్ధిదారుల కు ప్రభుత్వం టిడ్కో ఇళ్లను కేటాయించ లేదని వీటిపై డిసంబర్ 5న మున్సిపల్ కార్యాలయాలను ముట్టడి స్తామని హెచ్చరించారు. అలానే రైతు లకు గిట్టుబాటు ధరలు, ఎరువులను సకాలంలో అందించాలని రైతుల మోటార్లకు మీటర్లను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 12న పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. అలానే పాడైన రోడ్లను వెంటనే వేయాలని ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కొప్పర్తి నాగరాజు, చేవూరు కొండయ్య, తదితరులున్నారు.

విగ్నేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నేషనల్ కరాటే పోటీలలో ఛాంపియన్‌షిప్ సాధించిన ఆత్మకూరు పట్టణానికి చెందిన వెంకట్ విగ్నేష్‌కు బుధవారం ఆత్మకూరు గవర్నమెంట్ హై స్కూల్ ప్రాంగణంలో 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే కావ్య అనే బాలిక మూడవ స్థానంలో నిలవడంతో ఆమెనూ సత్కరించారు. జాతీయ కరాటే పోటీల్లో ఛాంపియన్‌షిప్ పోటీల్లో ట్రోఫీతో పాటు బంగారు పతకం సాధించిన ఆత్మకూరు పట్టణానికి చెందిన 6వ తరగతి చదివే వెంకట విగ్నేష్ చెన్నయ్‌లో జరిగిన ఈ టోర్నమెంట్లో చిన్నారికి ప్రథమ స్థానంలో ఈ చాంపియన్ ట్రోఫీ లభించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాద్రి వాసు, వైసిపి నాయకులు కొప్పోలు చిన్నపరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లికార్జున పాల్గొన్నారు.



కామేశ్వరరావు వర్ధంతి

ప్రజాశక్తి-కావలి : ఎస్ఎఎస్ కామేశ్వరరావు 49వ వర్ధంతిని బుధవారం ఎపిఎస్‌పిడిసిఎల్ కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీస్ ఆవరణలో 327 యూనియన్ డివిజనల్ సెక్రెటరీ ఎస్.కె.సంధానిబాషా, డివిజనల్ ప్రెసిడెంట్ పి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సభాధ్యక్షులుగా రీజనల్ అధ్యక్షుడు, ఎస్ లక్ష్మిరెడ్డి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విజయ్ కుమార్ రెడ్డి, ఎఎఒ బి.సురేఖ, జెఎఒ విజయలక్ష్మి, ఎఇలు యస్థానిబాషా, వసంతరావు, కుమార్, యూనియన్ నాయకులు ఏడుకొండలు, వేణుసింగ్, సుధాకర్ రెడ్డి, రవి, ఖాదర్ వలీ, రవి, మురళీధర్ శర్మ, శ్రీనివాసులు రెడ్డి, ప్రభాకర్, కార్మిక సోదర సోదరీమణులు పాల్గొని పేదలకు దుప్పట్లు, పులిహోర ప్యాకెట్లు అందజేశారు.

'సంక్షేమ హాస్టల్ పోరుబాట'

ప్రజాశక్తి-వెంకటాచలం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన 'సంక్షేమ హాస్టల్ పోరుబాట' కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్ సూచనల మేరకు సర్వేపల్లిలోని ఎస్‌సి, ఎస్‌టి హాస్టళ్లను బుధవారం రాత్రి టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటాద్రి ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల అధ్యక్షులు వెంకటాద్రి మాట్లాడుతూ సర్వేపల్లిలోని ఎస్‌సి హాస్టల్ సమస్యల పుట్టగా మారిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజన సదుపాయాన్ని కల్పించడం లేదని విమర్శించారు. కనీసం తాగునీటి సదుపాయం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారో ఎవరికీ తెలియదని తెలిపారు. కనీసం వాచ్‌మెన్ కూడా లేరని తెలియజేశారు. గతంలో 200కు పైగా విద్యార్థులతో కళకళలాడిన ఈ వసతి గృహంలో నేడు నలుగురు మాత్రమే విద్యార్థులు ఉన్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా తయారైందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఎస్‌సి ఎస్‌టి బిసి సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ఇకనైనా అధికారులు స్పందించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ కమిటీ సభ్యులు ప్రసాద్, రమేష్, కాలేశా, విజయ్, సుమన్, సాయి, సురేష్ పాల్గొన్నారు.

భూ సర్వేలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సీతారామపురం



జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఇఒపిఆర్‌డి ఎన్.భార్గవి సూచించారు. బుధవారం సీతారామపురం గ్రామపంచాయతీలోని పద్రంగి గ్రామంలోనీ ఖాళీ స్థలాలను రోవర్ ద్వారా జరుగుతున్న సర్వేను సర్పంచి కె.భాగ్య కుమారితో కలిసి పరిశీలించారు. గ్రామ ఖంఠంలోని ప్రతి ఖాళీ స్థలాన్ని, ఇంటిని సర్వే చేసి సంబంధిత రికార్డులను ఉన్నతాధికారులకు అందిచి లబ్ధిదారులకు ఆస్తి హక్కు ధ్రువీకరణ పత్రాలలు అందే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి జీవన్, సర్వేయర్ శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

డిఎస్‌పి వెంకటరమణకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : ఇటీవల కావలి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎం.వెంకటరమణను కావలి స్వచ్ఛంద సంస్థల, నిర్వహకులు, మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం, పూలమొక్కను అందజేసి శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్ ఖాదర్ బాషా, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మాట్లాడుతూ కావలిలో స్వచ్ఛంద సంస్థలు పేద బడుగు, బలహీన వర్గాల వారికి అందించే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలలో, అంకితభావంతో, పని చేస్తూ ముందుంటారని, వారి శక్తి కొలది సేవా భావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా, ది వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు, మొఘల్ సలీం బేగ్, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు, వివిఎన్ఆర్ మాల్యాద్రి, మీ కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్, ప్రియదర్శిని మహిళ మండలి, అధ్యక్షులు షేక్.ఖాదర్‌బీ, హ్యాపీ సేవాసంస్థ సయ్యద్ ఘనిబాషా, లోక్‌సత్తా మాలకొండారెడ్డి, జాగో సేవాసంస్థ జమీర్, పరివర్తన సేవాసంస్థ ఎమ్‌డి రహిమాన్, ది మూవ్‌మెంట్ ఫర్ పీస్ జస్టిస్ షేక్ రఫీ, విశ్రాంత ఉప తహశీల్దార్, మొఘల్ శిరాజ్ బేగ్ గుడ్‌మెన్ చారిటబుల్ ట్రస్ట్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

